సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ**: **24/05/2019**

**శ్రీ బసవేశ్వర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., బసవన్ బాగెవాడి, బిజాపూర్, కర్నాటక - జరిమానా విధింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 **(**కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు**)**, సెక్షన్ 47(A) [సెక్షన్ 46 (4) తో కలిపి] క్రింద తమకు దఖలుపరచిన అధికారాలతో**,** భారతీయ రిజర్వ్ బ్యాంక్**, బసవేశ్వర్ కో ఆపరేటివ్ బ్యాంకు లి., బసవన్ బాగెవాడి, బిజాపూర్** పై**,** రూ**.** 1,00,000 **(**ఒక లక్ష రూపాయిలు**)** నగదు జరిమానా విధించినది. డైరెక్టర్లకు**,** వారి బంధువులకు అప్పులు**/**రుణాల జారీచేసి, భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాలు మరియు మార్గదర్శకాలు ఉల్లంఘించిన కారణంగా**,** ఈ జరిమానా విధించబడింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్**,** పైన పేర్కొన్న బ్యాంకుకు, షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి బ్యాంక్**,** ప్రత్యక్ష సమావేశము కోరినది. ఈ విషయమై నిజానిజాలు**,** బ్యాంక్ చేసిన మౌఖిక నివేదనలు పరిశీలించిన పిమ్మట**,** ఉల్లంఘనలు నిరూపించబడినట్లు**,** అవి నగదు జరిమానా విధించదగినవేననీ**,** రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2759**